సావేరి రాగం ఆదితాళం

పల్లవి
వినుమని శ్రీరాముడు తా బలికెను విశదముగా జేరి

అనుపల్లవి
జనకజచే విన్న యనిలజునికి జ్ఞాన
జనక మౌనట్లుగాను మోదముతోను

చరణం-౧
సమతను ఆత్మ అనాత్మ పరాత్మల జాడలు త్రివిధములు
పవనజ మమతాహంకార కర్తృత్వములన మదినయ్యదియాత్మ
రమణననృత జడదుఃఖములను నీరసమయినది ఆత్మ
నిత్యము విమలము సత్యజ్ఞానానందాత్మకమిదియె పరాత్మ మహాత్మా

చరణం-౨
పరమమైన ఈ యుపదేశము గోప్యమిది, భక్తిలేనివారికి
అరయ నింద్రరాజ్యమొసంగిన నియ్యకుమిది భవహరము
గరిమనఖిల వేదాంతసార సంగ్రహము శుభావహము, కనుగొను
సురుచిర శేషాచలశిఖర నివాసుడనై భువిలోను వెలసినాను